


# ప్రజా న్యూస్ నెట్ వర్క్ దినపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 107,చీఫ్ ఎడిటర్ : వి.శివ కృష్ణ, వెల : 02,మంగళవారం, తేదీ : 18-08-2026

## స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే భారీ కుట్ర భగ్నం




- ఐఎస్ఐ అండతో పనిచేస్తున్న షాజాద్ భట్టి ఉగ్ర నెట్‌వర్క్‌ను ధ్వంసం చేశామన్న అమిత్ షా
- స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే దాడుల కుట్రను భగ్నం చేశామన్న అమిత్ షా
- 14 రాష్ట్రాల్లో విస్తృతంగా ఆపరేషన్లు.. 200 మందికి పైగా అరెస్ట్

2

## కర్ణాటకకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు..
## విజయ్ ప్రభుత్వానికి ఊరట

- తమకు రావలసిన నీటి వాటా అందడం లేదని తమిళనాడు ప్రభుత్వం పిటిషన్
- ప్రస్తుతం 12,000 క్యూసెక్కులకు పైగా నీటిని విడుదల చేస్తున్నామని తెలిపిన కర్ణాటక
- పరిస్థితిని సమీక్షిస్తామని పేర్కొన్న ధర్మాసనం
- కావేరి జలాల విడుదలలో సీడబ్ల్యూఎంఏ ఆదేశాలను పాటించాలన్న సుప్రీంకోర్టు



ఢిల్లీ : కావేరి నదీ జలాలను తమిళనాడుకు విడుదల చేసే అంశంలో కావేరి నీటి నిర్వహణ ప్రాధికార సంస్థ (సీడబ్ల్యూఎంఏ) జారీ చేసిన ఆదేశాలను కచ్చితంగా పాటించాలని కర్ణాటక ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. ఈ వివాదంపై తదుపరి విచారణను ఆగస్టు 24వ తేదీకి వాయిదా వేసింది. తమకు కేటాయించిన నీటి వాటాను కర్ణాటక సక్రమంగా విడుదల చేయడం లేదని ఆరోపిస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కర్ణాటక రిజర్వాయర్లలో తగినంత నీరు ఉన్నప్పటికీ, సీడబ్ల్యూఎంఏ ఆదేశాలను ఆ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని తమిళనాడు మిగతా..2లో

## అశోక్ ధామ్ ఆలయ తొక్కిసలాట ఘటనపై
# ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

- పవిత్ర జలాభిషేకం కోసం వేలాది మంది భక్తులు క్యూలైన్లలో వేచి ఉన్న
- ప్రమాదంలో ఏడుగురు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, 12 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారని
- మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



ఢిల్లీ : బీహార్‌లోని లఖిసరాయ్‌లో ఉన్న ప్రముఖ అశోక్ ధామ్ ఆలయం వద్ద శ్రావణ మాస సందర్భంగా తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పవిత్ర జలాభిషేకం కోసం వేలాది మంది భక్తులు క్యూలైన్లలో వేచి ఉన్న సమయంలో, సమీపంలోని ఒక విద్యుత్ స్తంభం కూలిపోయిందనే పుకారు వ్యాపించింది. దీంతో భక్తుల్లో ఒక్కసారిగా తీవ్ర భయాందోళనలు వ్యక్తమై, క్యూలైన్లలో ఉన్నవారు బయటకు మిగతా..2లో

## రేవంత్ ఇల్లు కూడా నిషేధిత జాబితాలో ఉంది




- జాబితా నుంచి సీఎం ఇంటిని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణ
- నిషేధిత ఆస్తుల జాబితాపై విచారణ జరిపి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- సామాన్యుల పరిస్థితి ఏమిటన్న హరీశ్ రావు

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం కూడా నిషేధిత ఆస్తుల జాబితాలో ఉందని, దానిని ఆ జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం తెరవెనుక ప్రయత్నాలు చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి, తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి నివాసానికే ఈ పరిస్థితి ఎదురైతే, ఇక సామాన్య ప్రజల గతి ఏమిటి?" అని ప్రశ్నించారు. అసలు ఏ ప్రాతిపదికన ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చారో విచారణ జరపాలని,

2


## 22ఏ భూములపై పొంగులేటి కీలక ఆదేశాలు..
## ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరిక

- 22ఏ భూములపై పొంగులేటి కీలక ఆదేశాలు
- ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పొద్దని సూచన
- 22ఏలో ఉందని దరఖాస్తు తిరస్కరించొద్దని ఆదేశం
- భూమి నిషేధిత జాబితాలోకి ఎలా వచ్చిందో పరిశీలన
- రికార్డులు పూర్తిగా తనిఖీ చేసి నిర్ణయం తీసుకోవాలని ఆదేశం



హైదరాబాద్: 22ఏ నిషేధిత భూముల జాబితాలో ప్రైవేటు భూములు చేరుతున్న అంశంపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. 22ఏను అడ్డుపెట్టుకుని ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని స్పష్టం చేశారు. దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. 22ఏ జాబితాలో భూమి ఉందనే కారణంతోనే దరఖాస్తును తిరస్కరించవద్దని మంత్రి సూచించారు. అసలు ఆ భూమి నిషేధిత జాబితాలోకి ఎలా వచ్చిందో పరిశీలించాలని చెప్పారు. సంబంధిత రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిజమైన భూ హక్కుదారులకు న్యాయం చేస్తూనే ప్రభుత్వ భూములను కాపాడాలని సూచించారు. మిగతా..2లో

## తెలంగాణలో 'సర్' ముసాయిదా
## ఓటర్ల జాబితా విడుదల..



- ముసాయిదాలో 2.64 కోట్ల మంది పేర్లు
- 92 లక్షల మందికి నోటీసులు ఇవ్వనున్నట్లు వెల్లడి
- తెలంగాణలో సర్ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల.
- నోటీసులకు సెప్టెంబర్ 16 వరకు గడువు
- ఏఎస్‌డీ జాబితాలో 73 లక్షల మంది

హైదరాబాద్ : తెలంగాణలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సోమవారం వివరాలు వెల్లడించారు. సర్‌కు ముందు రాష్ట్రంలో 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. గడువులోగా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించిన 2,64,87,214 మంది పేర్లతో ముసాయిదా జాబితా రూపొందించినట్లు చెప్పారు. మొత్తం ఓటర్లలో 78.03 శాతం మంది పేర్లు మిగతా..2లో

## విశాఖ విమానాశ్రయంలో కార్యకలాపాలు
## ఆగిపోవడంతో చాలా మంది బాధ పడుతున్నారు




భోగాపురం విమానాశ్రయం నుంచి కమర్షియల్ ఆపరేషన్స్ ప్రారంభం

ఎయిర్‌పోర్టుకు వచ్చిన ప్రయాణికులు ఎంతో ఉత్సాహంగా ఉన్నారన్న రామ్మోహన్ నాయుడు

విశాఖ ఎయిర్ పోర్టును ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై ప్రణాళికలు రూపొందిస్తామని వెల్లడి మిగతా..2లో

## తేడాలు చేస్తే ఒమన్‌ను కూడా లేపేస్తాం.. ట్రంప్ తీవ్ర హెచ్చరికలు



హార్ముజ్ జలసంధి రవాణా మార్గంపై ఒమన్-ఇరాన్ మధ్య ఒప్పందం కుదరడంపై అమెరికా అధ్యక్షుడు గరంగరం అయ్యారు.

చాలా రోజులుగా ఒమన్ మధ్యవర్తిగా ఉండి..

అమెరికా-ఇరాన్ మధ్య ఒప్పందం చేసేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో ఒమన్ ఒంటరిగా ఇరాన్ ఒప్పందం చేసుకోవడంపై ట్రంప్ తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు.

ఢిల్లీ : ఇరాన్‌తో కొనసాగుతున్న ఘర్షణ, హార్ముజ్ జలసంధి విషయంలో ఒమన్ అడ్డుగా వస్తే ఆ దేశంపై కూడా తీవ్రంగా దాడి చేస్తామని ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు. సోమవారం ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మిగతా..2లో

## ఏపీ అసెంబ్లీలో మంత్రుల సరదా సంభాషణ..
## సత్యకుమార్‌పై లోకేశ్ చమత్కారం




- బీజేపీ కండువా వేసుకుని సభలోకి వచ్చిన సత్యకుమార్
- సత్యగారు.. మీరు బీజేపీ అని లోకమంతా తెలుసు కదా అన్న లోకేశ్
- నేషన్ ఫస్ట్.. పార్టీ నెక్స్ట్ అన్న సత్యకుమార్

అమరావతి : ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాల సందర్భంగా, మంత్రుల మధ్య చోటుచేసుకున్న ఓ సరదా సంభాషణ సభలో నవ్వులు పూయించింది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన పార్టీ కండువా వేసుకుని శాసనసభలోకి రాగా, దానిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తనదైన శైలిలో చమత్కరించారు. "సత్యగారూ.. మీకెందుకండి ప్రత్యేకంగా పార్టీ కండువా?

2

## అసెంబ్లీకి రండి డీఎస్సీపై చర్చిద్దాం - వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలకు
# సీఎం చంద్రబాబు సవాల్

- మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులు భర్తీ చేశాం
- చరిత్రలో తొలిసారి 148 రోజుల్లోనే మెగా డీఎస్సీ ప్రక్రియ పూర్తి
- పారదర్శకంగా, అవకతవకలకు ఆస్కారం లేకుండా పోస్టులు భర్తీ చేశామన్న చంద్రబాబు

అమరావతి : ప్రపంచంలో అధిక తలసరి ఆదాయం గల జాతి తెలుగుజాతి అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. విద్య విషయంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదన్నారు.



గురుకుల పాఠశాలల నూతన విధానం తీసుకొచ్చింది ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. ఈరోజు దేశవ్యాప్తంగా రెసిడెన్షియల్ స్కూల్స్ వచ్చాయని తెలిపారు. డీఎస్సీ నియామకాల అంశంపై అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. 'దేశంలో తొలిసారి మహిళా విశ్వవిద్యాలయాన్ని ఎన్టీఆర్ ఏర్పాటు చేశారు. గతంలో రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు కూడా సరిగా లేవు. పాఠశాలలతో పాటు మండలానికి ఒక కాలేజీ ఏర్పాటు విధానం తెచ్చాం. డివిజన్‌కు ఒక ఇంజినీరింగ్ కళాశాల, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ విధానం తెచ్చాం. రంగారెడ్డి జిల్లాలో ఉన్న ఇంజినీరింగ్ కళాశాలలు దేశంలో ఎక్కడా లేవు. అధిక తలసరి ఆదాయం గల జిల్లాకు చిరునామాగా రంగారెడ్డి జిల్లా మారిందని' చంద్రబాబు వెల్లడించారు. మిగతా..2లో

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం ఎయిర్‌పోర్టు
# శాశ్వత మైలురాయి
## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గమ్యానికి కొత్త రెక్కలు తొడుగుతూ భోగాపురం అల్లూరి సీతారామరాజు
- అంతర్జాతీయ విమానాశ్రయంలో నేటి నుంచి సేవలు ప్రారంభం

కావడం ఎంతో ఆనందదాయకమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.

అమరావతి, ఆగస్టు 17: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గమ్యానికి కొత్త రెక్కలు తొడుగుతూ మిగతా..2లో

ప్రజా న్యూస్ నెట్ వర్క్ దినపత్రిక

మంగళవారం 18-08-2026

మొదటి పేజి తరువాయి

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం ఎయిర్‌పోర్టు శాశ్వత మైలురాయి

భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో నేటి నుంచి సేవలు ప్రారంభం కావడం ఎంతో ఆనందదాయకమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. హైదరాబాద్ నుంచి వచ్చిన ఇండిగో విమానం విజయవంతంగా ల్యాండ్ కావడంతో రాష్ట్ర ప్రగతి చరిత్రలో ఒక అద్భుత ఘట్టంగా ఆవిష్కృతమైందని తెలిపారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరుతో నిర్మితమైన ఈ అంతర్జాతీయ విమానాశ్రయం కేవలం రవాణా సౌకర్యాల విస్తరణ మాత్రమే కాదని, ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల ఆకాంక్షలకు నిలువెత్తు రూపమని చెప్పుకొచ్చారు. ఈ విమానాశ్రయం మూలంగా కొత్త పెట్టుబడులు, పారిశ్రామిక అవకాశాలు మెరుగుపడి, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మరింత విస్తరించాలని పవన్ కోరుకున్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇది శాశ్వత మైలురాయిగా నిలిచిపోతుందని అన్నారు. భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం దేశంలోనే అత్యుత్తమ విమానాశ్రయాల్లో ఒకటిగా ఎదిగి, ప్రయాణికులకు అంతర్జాతీయ స్థాయి సేవలు అందిస్తూ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ఎక్స్‌లో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు.

## ఏపీ అసెంబ్లీలో మంత్రుల సరదా సంభాషణ.. సత్యకుమార్‌పై లోకేశ్ చమత్కారం

మీరు బీజేపీ అని లోకమంతా తెలుసు కదా" అని లోకేశ్ సరదాగా అనడంతో, సీనియర్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కూడా జతకలిశారు. "అవును సర్.. జాతీయ స్థాయిలో ప్రముఖ నేతల్లో సత్యగారు కూడా ఒకరు" అని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించడంతో అక్కడి వాతావరణం మరింత ఆహ్లాదకరంగా మారింది. ఆ తర్వాత లోకేశ్ మరో అడుగు ముందుకేసి.. "మా పార్టీ వారికి కూడా కొంచెం క్రమశిక్షణ గురించి నేర్పించండి" అని నవ్వుతూ సత్యకుమార్‌ను కోరారు. దీనిపై పక్కనే ఉన్న ఓ టీడీపీ ఎమ్మెల్యే "పార్టీ ఫస్ట్, సర్!" అని స్పందించగా.. వెంటనే సత్యకుమార్ యాదవ్ చిరునవ్వుతో "నేషన్ ఫస్ట్.. పార్టీ నెక్స్ట్.. సెల్ఫ్ లాస్ట్!" అంటూ ఇచ్చిన రిప్లై మంత్రులు, ఎమ్మెల్యేలను ఎంతగానో ఆకట్టుకుంది. విధానపరమైన చర్చలతో సీరియస్‌గా సాగే అసెంబ్లీలో ఈ సరదా సంభాషణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## అశోక్ ధామ్ ఆలయ తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

పరుగులు తీసే క్రమంలో పెద్ద ఎత్తున తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదంలో ఏడుగురు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, 12 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారని లఖిసరాయ్ జిల్లా మేజిస్ట్రేట్ శైలేంద్ర కుమార్ తెలిపారు. అశోక్ ధామ్ ఆలయ ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ దుర్ఘటనపై తక్షణమే స్పందించిన బీహార్ ప్రభుత్వం, మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని ప్రకటించింది. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు ముమ్మరం చేసిన అధికారులు, గాయపడిన భక్తులకు సమీప ఆసుపత్రులలో మెరుగైన వైద్య సదుపాయాలు అందిస్తున్నారు.

## కర్ణాటకకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు.. విజయ్ ప్రభుత్వానికి ఊరట

తరఫు న్యాయవాదులు ధర్మాసనం ముందు వాదనలు వినిపించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. తాము ఇప్పటికే నీటి విడుదలను పెంచామని, సోమవారం ఉదయం నాటికి 12,000 క్యూసెక్కులకు పైగా నీటిని విడుదల చేస్తున్నామని కర్ణాటక ప్రభుత్వం కోర్టుకు వెల్లడించింది. రాష్ట్రంలో కరవు పరిస్థితులు నెలకొన్నప్పటికీ, గణనీయమైన స్థాయిలో నీటిని వదులుతున్నట్లు వివరించింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, కర్ణాటక ప్రభుత్వం నీటి సరఫరాను పూర్తిగా నిలిపివేయలేదని అభిప్రాయపడింది. ఈ పరిస్థితులను తాము నిశితంగా పర్యవేక్షిస్తామని పేర్కొంటూ, నీటి విడుదలకు సంబంధించిన తాజా నివేదికను సమర్పించాలని ఆదేశించింది. ఈలోగా సీడబ్ల్యూఎంఏ ఆదేశాలను కచ్చితంగా అనుసరించాలని కర్ణాటకకు స్పష్టం చేస్తూ విచారణను వాయిదా వేసింది. కావేరి ట్రిబ్యునల్ అవార్డు, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం ఇరు రాష్ట్రాల మధ్య జలాల పంపిణీని సీడబ్ల్యూఎంఏ పర్యవేక్షిస్తోంది.

## 22ఏ భూములపై పొంగులేటి కీలక ఆదేశాలు.. ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరిక

నిషేధిత భూముల అంశంపై రాష్ట్ర సచివాలయంలో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, సబ్ రిజిస్ట్రార్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ప్రజల నుంచి వస్తున్న దరఖాస్తులు, ఫిర్యాదులపై అధికారులను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యలపై ప్రజలు నేరుగా ఫిర్యాదు చేసేందుకు త్వరలో టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. 22ఏ భూముల విషయంలో నిబంధనల పేరుతో ప్రజలకు అనవసర ఇబ్బందులు కలిగించకుండా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు.

## తెలంగాణలో 'సర్' ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల..

ముసాయిదా జాబితాలో ఉన్నాయని సుదర్శన్ రెడ్డి తెలిపారు. మరోవైపు 73 లక్షల మంది ఓటర్లు ఏఎస్‌బీ (అబ్సెంట్, షిఫ్టెడ్, డూప్లికేట్) జాబితాలో ఉన్నట్లు చెప్పారు. అన్‌మ్యాప్డ్ జాబితాలో ఉన్న 92 లక్షల మందికి నోటీసులు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. నోటీసులు అందుకున్నవారు తమ వివరాలపై వివరణ ఇచ్చేందుకు సెప్టెంబర్ 16 వరకు గడువు ఉంటుందని తెలిపారు. ఈ నోటీసులను బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) పోస్టు ద్వారా పంపించనున్నట్లు చెప్పారు. తమ పేరు జాబితాలో లేకపోయినా అర్హత ఉన్నవారు ఫారం 6ఏ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు.

## రేవంత్ ఇల్లు కూడా నిషేధిత జాబితాలో ఉంది

ఆ జాబితాలో ఉన్న ఆస్తులు పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని కోరారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం స్పష్టమైన కాలపరిమితిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిషేధిత జాబితాకు సంబంధించి సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసినప్పటికీ, ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాధానం రావడం లేదని ఆయన విమర్శించారు.

## అణు ప్రమాదంలో న్యాయమైన పరిహారం ఇవ్వకుండా ఆ చట్టం కోర్టులను నిరోధిస్తుందా?

అణు ప్రమాదం సంభవించినప్పుడు బాధితులకు సరైన, న్యాయమైన నష్టపరిహారాన్ని అందించకుండా దేశంలోని కోర్టులను శాంతి చట్టం నిరోధిస్తుందా లేదా అనే విషయాన్ని స్పష్టం చేయాలని సుప్రీం కోర్టు కేంద్రాన్ని కోరింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈమేరకు పరిమిత నోటీసులు జారీ చేసింది. అలాగే ఈ చట్టం కింద ఏర్పాటు చేసే నియంత్రణ మండలిలో సభ్యులను నియమించే ప్రక్రియలో ఎలాంటి ప్రయోజనాల సంఘర్షణ లేదనే విషయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆదేశించింది. మాజీ అధికారి ఈఏఎస్ శర్మ నేతృత్వంలోని ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలతో కూడిన పిటిషనర్ల బృందం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. శాంతి చట్టం- 2025 రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 19, 21 కింద ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తోందని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ బృందం తరఫున హాజరైన న్యాయవాదులు ప్రశాంత్ భూషణ్, నేహా రాఠీ వాదనలు వినిపిస్తూ, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్లాంట్ నిర్వాహకుల ఆర్థిక బాధ్యతపై ఈ చట్టం గరిష్ట పరిమితిని విధిస్తోందని వాదించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ, ఈ చట్టంపై ప్రజల్లో చాలా ఆందోళనలు, అపోహలు ఉన్నాయని అన్నారు. నిర్వాహకుల బాధ్యతపై పార్లమెంటు పరిమితి విధించినప్పటికీ, న్యాయమైన, సరైన నష్టపరిహారం ఇవ్వకుండా అది కోర్టును నిరోధించదని ఆయన స్పష్టం చేశారు. ప్రాజెక్టు నిర్వాహకులను ప్రోత్సహించడానికి, దేశంలోకి పెట్టుబడులను ఆకర్షించడానికి మాత్రమే పార్లమెంటు ఈ బిల్లును ఆమోదించిందని ఆయన గుర్తుచేశారు. అణుశక్తి కమిషన్ ఏర్పాటు చేసిన సెర్చ్ , ఎంపిక కమిటీ సిఫార్సుల మేరకు, శాంతి చట్టంలోని సెక్షన్ 17 (4) కింద అణుశక్తి నియంత్రణ సంస్థ (ఏఈఆర్‌బీ) సభ్యుల నియామకంపై తన వైఖరిని స్పష్టం చేయాలని ధర్మాసనం కేంద్రాన్ని కోరింది. అయితే, ఈ నిబంధనల వల్ల నిర్వాహకులు భద్రతా ప్రమాణాల విషయంలో నిర్లక్ష్యం వహించే అవకాశం ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ న్యాయస్థానానికి వివరించారు. దేశంలోని అణు విద్యుత్ కేంద్రాలను నడపడానికి అణుశక్తి కమిషన్ బాధ్యత వహిస్తుందని, అది నియంత్రణ సంస్థకు సభ్యులను సిఫార్సు చేయలేదని, అలా చేయడం ప్రయోజనాల సంఘర్షణ అవుతుందని భూషణ్ అన్నారు. 2010 నాటి అణు విద్యుత్ బాధ్యత పౌర బాధ్యత చట్టం స్థానంలో వచ్చిన సస్టైనబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా (శాంతి) చట్టం, ప్రైవేట్ కంపెనీలను పౌర అణు విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి అనుమతిస్తుంది. కానీ అణు విద్యుత్ ప్లాంట్‌లో ఏదైనా దురదృష్టకర ప్రమాదం జరిగినప్పుడు రూ. 3,000 కోట్లకు మించిన బాధ్యత నుంచి వాటికి మినహాయింపు ఇస్తుంది. ఈ చట్టంలోని

## విశాఖ విమానాశ్రయంలో కార్యకలాపాలు ఆగిపోవడంతో చాలా మంది బాధ పడుతున్నారు

మొదటి పేజి తరువాయి




అమరావతి : విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో విమాన కార్యకలాపాలు నిలిపివేయడంతో ఎందరో బాధపడుతున్నారని, అయితే కొన్ని మంచి పనులు జరిగినప్పుడు కొంతమేర బాధ ఉండటం సహజమేనని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. ఈరోజు నుంచి భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి కమర్షియల్ ఆపరేషన్స్ అధికారికంగా ప్రారంభమైనట్లు వెల్లడించారు. భోగాపురం ఎయిర్‌పోర్టుకు వచ్చిన ప్రయాణికులు ఎంతో ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు. జీఎంఆర్ సంస్థ ప్రాణం పెట్టి నిర్మించిన ఈ విమానాశ్రయ నిర్మాణం మన ప్రాంత చరిత్ర, సంస్కృతికి అద్దం పడుతోందని ప్రశంసించారు. విశాఖపట్నం ఎయిర్‌పోర్టును భవిష్యత్తులో ఏ విధంగా సమర్థవంతంగా వినియోగించుకోవాలనే దానిపై స్పష్టమైన ప్రణాళికలు రూపొందిస్తామని హామీ ఇచ్చారు. వైజాగ్ నుంచి కనెక్టివిటీ కోసం రోడ్ల అభివృద్ధి పనులు సాగుతున్నాయని, బీచ్ కారిడార్ పనులను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ఒకప్పుడు ఉత్తరాంధ్రను వెనుకబడిన ప్రాంతంగా పిలిచేవారని, కానీ తమ ప్రభుత్వ హయాంలో విజయనగరం సర్వాంగ సుందరంగా అభివృద్ధి చెందుతోందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విజయనగరం జిల్లాలో నిర్మించిన ఈ బృహత్తర విమానాశ్రయాన్ని చూస్తుంటే ప్రపంచమే మన దగ్గర ఉందనే అద్భుతమైన అనుభూతి కలుగుతోందని సంతోషం వ్యక్తం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి రావడంతో

## స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే భారీ కుట్ర భగ్నం

మొదటి పేజి తరువాయి



ఢిల్లీ : పాకిస్థాన్ ఐఎస్ఐ మద్దతుతో కార్యకలాపాలు సాగిస్తున్న 'షాజాద్ భట్టి నెట్‌వర్క్' అనే ఉగ్రవాద ముఠాను పూర్తిగా నిర్మూలించినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే దేశంలో విధ్వంసక దాడులు చేసేందుకు పన్నిన భారీ కుట్రను భద్రతా బలగాలు భగ్నం చేశాయని, ఈ క్రమంలో 14 రాష్ట్రాల్లో 200 మందికి పైగా నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు అమిత్ షా సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వివరాలను వెల్లడించారు. భద్రతా బలగాలు సమన్వయంతో చేపట్టిన ఆపరేషన్ల ద్వారా ఈ నెట్‌వర్క్‌ను ఛిన్నాభిన్నం చేసినట్లు పేర్కొన్నారు. ఉగ్రవాదంపై నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న జీరో టాలరెన్స్ విధానానికి ఈ విజయమే నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, ఆగస్టు 12వ తేదీన దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లలో మొత్తం 253 మందిని అదుపులోకి తీసుకోగా, 200 మందికి పైగా నిందితులను అధికారికంగా అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు 80కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 62 మంది, హర్యానాలో 52, ఢిల్లీలో 51, పంజాబ్‌లో 44 మందిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి ఐఈడీలు, పాకిస్థాన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ముద్రలు కలిగిన గ్రెనేడ్లు, పిస్టళ్లు, మందుగుండు సామాగ్రితో పాటు గూఢచర్యం కోసం వినియోగించే రహస్య కెమెరాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. షాజాద్ భట్టి నెట్‌వర్క్ ప్రధానంగా గ్రెనేడ్, ఐఈడీలు, పెట్రోల్ బాంబు దాడులతో పాటు లక్షిత హత్యలకు కుట్ర పన్నుతున్నట్లు అధికారులు వివరించారు. పోలీసు స్టేషన్లు, రక్షణ సంస్థలు, మతపరమైన

## అసెంబ్లీకి రండి డీఎస్సీపై చర్చిద్దాం - వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు సవాల్

మొదటి పేజి తరువాయి



వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు సవాల్

"1995 నుంచి 2025 వరకు 14 డీఎస్సీల్లో 11 నేనే నిర్వహించా. పాఠశాలల్లో 80 శాతం నేను నిర్వహించిన డీఎస్సీల్లో ఎంపికైన ఉపాధ్యాయులే. ఒక్కరు కూడా ఎప్పుడూ అవినీతి జరిగిందని చెప్పిన సందర్భమే లేదు. పనితనం మేరకు కౌన్సెలింగ్ విధానంలో టీచర్ల బదిలీలు చేపట్టాం. రాజకీయ నాయకుల వద్దకు ఉపాధ్యాయులు వెళ్లే పనిలేకుండా చేశాం. 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయడమే లక్ష్యం. లక్ష మంది పిల్లలు ప్రైవేట్ నుంచి ప్రభుత్వ బడులకు రావడం చరిత్ర. 1996లో ఆడపిల్లలకు కాలేజీలు, ఉద్యోగాల్లో 33 శాతం సీట్లు ఇప్పించాం. వరకట్నాలు పోయి రివర్స్ కట్నం అడిగే పరిస్థితి వచ్చింది. రాష్ట్రంలో తొలిసారి మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టింది తెలుగుదేశం పార్టీ. ఇంటర్ కళాశాలల విద్యార్థులకూ మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం." - చంద్రబాబు, ముఖ్యమంత్రి మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులు భర్తీ చేశామని చంద్రబాబు పేర్కొన్నారు. చరిత్రలో తొలిసారి 148 రోజుల్లోనే ఈ ప్రక్రియ పూర్తైందని చెప్పారు. పారదర్శకంగా, అవకతవకలకు ఆస్కారం లేకుండా పోస్టులను భర్తీ చేసినట్లు తెలిపారు. ఎంపికైన టీచర్లను కుటుంబసభ్యులు సహా అమరావతికి పిలిచి సన్మానం చేశామన్నారు. ఇప్పుడు మెగా డీఎస్సీపై వైఎస్సార్సీపీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వంపై కుట్రలు పన్నేవాళ్లు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. 'మెగా డీఎస్సీకి సంబంధించిన ప్రతి అంశాన్నీ ప్రజలకు అందుబాటులో ఉంచాం. ఎన్డీయే విశ్వసనీయతను దెబ్బతీయాలంటే మీ తరం కాదు ఖబడ్దార్. మేం ఏదీ దాచిపెట్టలేదు. ఆన్సర్ కీ, మెరిట్ లిస్ట్, సెలక్షన్ లిస్ట్‌లను ప్రజలకు అందుబాటులో ఉంచాం. చదువుకున్న వారిని ఆత్మవిమానం దెబ్బతీసే విధంగా చేస్తున్న వ్యాఖ్యలు సరికావు. కూలీల చేత ధర్నాలు చేయించడం ఏం పద్ధతి? ఎంతో పారదర్శకంగా ఈ నియామక పరీక్షను నిర్వహించిన తీరు మిగిలిన వారికి కూడా ఆదర్శంగా ఉంది. కేంద్రం అనుసరించిన వైఖరినే స్పోర్ట్స్ కోటా భర్తీలో మేం అనుసరించామని' చంద్రబాబు పేర్కొన్నారు. "ఒక రాజకీయపక్షం రెండున్నరేళ్లుగా అసెంబ్లీకి రాకుండా జీతం తీసుకోవడం ప్రివిలైజర్స్ అందుకోవడం ఏ రకంగా సమర్థనీయం? శాసనసభకు రాకుండా బాధ్యత కలిగిన వ్యక్తులుగా వారిని ఎలా చూస్తాం. డీఎస్సీలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న ప్రతిపక్షం సభకు వచ్చి ప్రశ్నిస్తే సమాధానం చెప్పడానికి మేం సిద్ధంగా ఉన్నాం. ఇదే విషయాన్ని పదేపదే చెప్తున్నా వారు సభకు రావడం లేదు. వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలకు ధైర్యముంటే దీనిపై చర్చించేందుకు అసెంబ్లీకి రావాలని సవాల్ చేస్తున్నా." - చంద్రబాబు, ముఖ్యమంత్రి వైఎస్సార్సీపీ హిట్ అండ్ రన్ పార్టీ అసెంబ్లీకి వస్తే అడ్డంగా దొరికిపోతారని చంద్రబాబు అన్నారు. డీఎస్సీ అభ్యర్థులకు వారి కష్టంతో ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. ఉద్యోగాలు వచ్చిన టీచర్లు ధైర్యంగా ఉండాలన్నారు. కుట్రలను ఎదుర్కొనే శక్తి ప్రభుత్వానికి ఉందని చెప్పారు. తాను ఈ సీటులో కూర్చున్నంత వరకు ఎవరైనా తప్పు చేస్తే అదే చివరి రోజని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అంతకుముందు ముఖ్యమంత్రి చంద్రబాబు అసెంబ్లీ లాబీలో మీడియాతో మాట్లాడారు. 50 ఏళ్ల తన రాజకీయ జీవితంలో గ్రూప్-1 లాంటి స్కాం చూడలేదన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన గ్రూప్-1 స్కాంపై శాసనసభలో బుధవారం నాడు అన్ని వాస్తవాలు బయటపెడతామని స్పష్టం చేశారు. గొడ్డలి పార్టీ స్వార్థానికి ఎందరో నిరుద్యోగులు బలయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెగా-డీఎస్సీ అభ్యర్థులు ఆత్మాభిమానంతోనే రోడ్డెక్కారని చెప్పారు. డీఎస్సీ నియామకాల్లో 50 శాతం పైగా మహిళలే ఉన్నారని, డీఎస్సీతో వారికి ఎంతో ఎమోషనల్ బాండింగ్ ఉందని పేర్కొన్నారు. అందుకే వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తుంటే ఎలా

## తేడాలు చేస్తే ఒమన్‌ను కూడా లేపేస్తాం.. ట్రంప్ తీవ్ర హెచ్చరికలు

మొదటి పేజి తరువాయి



హార్ముజ్ జలసంధి ద్వారా నౌకల రాకపోకలను నిర్వహించేందుకు గత కొన్ని వారాలుగా ఇరాన్ దౌత్యవేత్తలు ఒమన్ అధికారులతో చర్చలు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్-ఒమన్ మధ్య జరుగుతున్న సమాంతర చర్చలపై ట్రంప్‌ను ప్రశ్నించగా.. ఆయన తీవ్రంగా స్పందించారు. "ఒమన్ అడ్డుగా వస్తే.. ఆ దేశంపై తీవ్రంగా దాడి చేస్తాం" అంటూ ట్రంప్ హెచ్చరించినట్లు ఫాక్స్ న్యూస్ పేర్కొంది. అమెరికా-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ గడువు ముగియడానికి కొద్ది రోజుల ముందు ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. హార్ముజ్ జలసంధి ప్రస్తుతం మధ్యప్రాచ్య ఘర్షణల్లో అత్యంత కీలకమైన ఉద్రిక్తత కేంద్రంగా మారింది. ప్రపంచ వాణిజ్యానికి, ముఖ్యంగా చమురు రవాణాకు ఈ జలమార్గం అత్యంత కీలకం కావడంతో ఇరాన్, అమెరికా మధ్య వివాదంలో హార్ముజ్ అంశం ప్రధానంగా మారింది. ఇరాన్‌పై తన వైఖరిని కూడా ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఇరాన్ "తెల్ల జెండా ఎగరేసి లొంగిపోవాలి" అని వ్యాఖ్యానించినట్లు ఫాక్స్ న్యూస్ జర్నలిస్ట్ ట్రే యింగ్స్ట్ ఎక్స్‌లో వెల్లడించారు. "వాళ్లు మంచి పోకర్ ఆటగాళ్లు.. కానీ చనిపోతున్నారు" అంటూ ట్రంప్ వ్యాఖ్యానించినట్లు తెలిపారు. ఇరాన్‌పై అమెరికా సైనిక చర్యలకు సంబంధించి తనకు ఎలాంటి నిర్దిష్ట గడువు లేదని ట్రంప్ చెప్పారు. "నాకు ఎలాంటి టైమ్ షెడ్యూల్ లేదు. నేను తొందరపడటం లేదు. అమెరికా మధ్యంతర ఎన్నికలకు నా ఆలోచనలతో ఎలాంటి సంబంధం లేదు" అని ట్రంప్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఇరాన్ అణ్వాయుధ సామర్థ్యంపై మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని కలిగి ఉండకుండా చూడటమే అమెరికా ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. "ఇరాన్ ఎట్టి పరిస్థితుల్లోనూ, ఏ రూపంలోనూ అణ్వాయుధాన్ని కలిగి ఉండకూడదనేదే ఎప్పటికీ మా ప్రధాన లక్ష్యం" అని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన 60 రోజుల కాల్పుల విరమణ గడువు ముగింపు దశకు చేరుకున్న సమయంలో ట్రంప్ తాజా హెచ్చరికలు చేశారు. హార్ముజ్ జలసంధి ద్వారా నౌకల రాకపోకలు, ఇరాన్ అణు కార్యక్రమం, అమెరికా-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ వంటి అంశాలపై ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇరాన్-ఒమన్ మధ్య హార్ముజ్ జలసంధి నిర్వహణపై జరుగుతున్న చర్చలు ఎలాంటి ఫలితాన్ని ఇస్తాయన్నది ఇప్పుడు కీలకంగా మారింది. మరోవైపు ట్రంప్ తాజా

## పప్పుధాన్యాల రైతులకు గుడ్‌న్యూస్- దిగుబడి 15 శాతానికి పెంచేలా శాస్త్రవేత్తల కొత్త టెక్నిక్

**కాన్పూర్‌లోని భారతీయ పప్పుధాన్యాల పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తల కీలక పరిశోధన**

**రైజోబియం, ఫాస్ఫరస్ కరిగించే బ్యాక్టీరియాతో ప్రత్యేక మిశ్రమం తయారీ- విత్తనాలకు నేరుగా ఈ మిశ్రమంతో శుద్ధి చేస్తే 10-15 శాతం అదనపు దిగుబడి**



పప్పుధాన్యాల సాగు చేసే రైతులకు శాస్త్రవేత్తలు శుభవార్తను అందించారు. తక్కువ ఖర్చుతో పంట దిగుబడిని పెంచే కొత్త టెక్నాలజీని ఉత్తర్ ప్రదేశ్ కాన్పూర్ లోని ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ పల్సెస్ రీసెర్చ్ (ఐఐపీఆర్) శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. రైజోబియం, ఫాస్ఫరస్ ను కరిగించే బ్యాక్టీరియా మిశ్రమాన్ని రూపొందించారు. దీనిని పొలాల్లో నేరుగా విత్తనాలను శుద్ధి చేయడానికి ఉపయోగించవచ్చు. దీని వల్ల పప్పుధాన్యాల దిగుబడిని 10 నుంచి 15 శాతం వరకు పెంచవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. ఎరువుల కొరత, పెరుగుతున్న సాగు ఖర్చులతో రైతులు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఈ పరిశోధన ప్రాధాన్యతను సంతరించుకుంది. వాతవరణంలో దాదాపు 79 శాతం నత్రజని ఉంటుంది. కానీ మొక్కలు దాన్ని నేరుగా వినియోగించుకోలేవు. ఈ సమయంలో రైజోబియం వంటి ప్రయోజనకరమైన బ్యాక్టీరియా నత్రజనిని గ్రహించుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి మొక్కల వేర్లపై కణుపులు ఏర్పరిచి వాతావరణంలోని నత్రజనిని గ్రహించేలా చేస్తాయి. ఫలితంగా మొక్కల ఎదుగుదల మెరుగుపడుతుంది. అదేవిధంగా, ఫాస్ఫరస్ సోల్యూబిలైజింగ్ బ్యాక్టీరియా (పీఎస్ బీ) నేలలో ఉంటే భాస్వరాన్ని మొక్కలు సులభంగా గ్రహించే రూపంలోకి మార్చడంలో సహాయపడుతుంది. ఈ రెండు రకాల ప్రయోజనకరమైన బ్యాక్టీరియాను కలిపి వినియోగించడం వల్ల మొక్కల పెరుగుదల మరింత మెరుగుపడుతుందని శాస్త్రవేత్తలు గుర్తించారు.

### 'దిగుబడి 10-15 శాతం పెరగొచ్చు'

రైబోబియం, ఫాస్పరస్ కరిగించే బ్యాక్టీరియా కలిసి పనిచేయడం వల్ల మొక్కల ఎదుగుదల గణనీయంగా మెరుగవుతుందని చంద్రశేఖర్ ఆజాద్ యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ టెక్నాలజీకి చెందిన

పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ సాంకేతికతలో ప్రత్యేకత ఏమిటంటే, పొలంలో విత్తనాలు వేసే ముందే వాటిని ఈ బ్యాక్టీరియా మిశ్రమంతో కలిపి శుద్ధి చేయవచ్చని చెప్పారు. అనంతరం అదే విత్తనాలను పొలంలో విత్తితే నేలతో సంబంధంలోకి వచ్చిన వెంటనే ప్రయోజనకర బ్యాక్టీరియా క్రియాశీలంగా మారతాయని పేర్కొన్నారు.

### డీఏపీ వినియోగం తగ్గే అవకాశం

నేలలో నత్రజని, భాస్వరం లభ్యతను మెరుగుపరచడంలో ఈ మిశ్రమం సహాయపడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీంతో పంటకు అవసరమైన పోషకాలు కొంత మేరక సహజంగానే అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఫలితంగా రైతులు ఉపయోగించే డీఏపీ ఎరువులపై ఆధాపడటం తగ్గే అవకాసం ఉందని ఐఐపీఆర్ డైరెక్టర్ జీపీ దీక్షిత్ తెలిపారు. 'ఎరువుల కొరతపై రైతులు గతంలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాం. దానికి ప్రతిస్పందనగా మా సంస్థలోని శాస్త్రవేత్తలు తమ పరిశోధనలను వేగవంతం చేసి ఈ మిశ్రమాన్ని అభివృద్ధి చేశారు. ఈ కొత్త సాంకేతికతను వినియోగించేందుకు రైతులకు పెద్దగా అదనపు ఖర్చులు ఉండవు. ఈ పరిశోధనలో సానుకూల ఫలితాలు రావడంతో సాంకేతికతను రైతుల పొలాల్లోనే ప్రదర్శించాలని ఐఐపీఆర్ నిర్ణయించింది. ఇందుకోసం శాస్త్రవేత్తల

వివరించనున్నారు. ఉత్తర్ ప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఝార్ఖండ్, బిహార్, రాజస్థాన్ రాష్ట్రాల్లో గుర్తించిన సుమారు 10వేల ఎకరాల వ్యవసాయ భూముల్లో ఈ ప్రయోగాత్మక ప్రదర్శనలు చేపట్టనున్నారు. దీంతో ప్రయోగశాల స్థాయిలో వచ్చిన ఫలితాలను క్షేత్రస్థాయిలోనూ పరీక్షించడంతో పాటు రైతులు స్వయంగా ఈ విధానం ద్వారా కలిగే ప్రయోజనాలను తెలుసుకునే అవకాశం లభించనుంది'

**జీపీ దీక్షిత్, ఐఐపీఆర్ డైరెక్టర్**

### తొలుత కంది, పెసర, మినుములకు

రైతులకు త్వరగా ప్రయోజనం అందించాలనే ఉద్దేశంతో తొలిదశలో కంది, పెసర, మినుముల పంటకు ఈ విత్తన శుద్ధి విధానాన్ని అమలు చేయాలని శాస్త్రవేత్తలు నిర్ణయించారు. ఈ పంటల్లో సాంకేతికతను విస్తృతంగా పరీక్షించిన అనంతరం భవిష్యత్తులో ఇతర ఖరీఫ్ పంటలకు కూడా విస్తరించాలని భావిస్తున్నారు. ఏళ్లుగా ఈ సాంకేతికతపై పరిశోధనలు కొనసాగించిన శాస్త్రవేత్తలు ఇప్పుడు కీలక దశకు చేరుకున్నామని చెబుతున్నారు. ప్రయోగాత్మక పొలాల్లోనూ ఆశించిన ఫలితాలు వస్తే, తక్కువ వ్యయంతో పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచేందుకు ఈ ప్రయోజనకర బ్యాక్టీరియా మిశ్రమం రైతులకు

## డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన : ఎస్సై చలికంటి నరేష్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 ప్రజా న్యూస్ నెట్‌వర్క్ షేక్. అబ్దుల్ రజాక్ జిల్లా ప్రతినిధి** : హుజూర్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలు, షీ టీమ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై చలిగంటి నరేష్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎవరికీ ఇవ్వవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని హెచ్చరించారు. రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, మహిళలు, బాలికలు సమస్యలు ఎదురైతే షీ టీమ్స్, పోలీసులను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.






## అవార్డు అందుకున్న ఆర్డీవో శ్రీనివాసులకు ఘన అభినందనలు

### ప్రజాసేవలో ఉత్తమ పనితీరుకు గుర్తింపుగా అవార్డు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 ప్రజా న్యూస్ నెట్‌వర్క్ షేక్. అబ్దుల్ రజాక్ జిల్లా ప్రతినిధి** : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలకు గుర్తింపుగా అవార్డు అందుకున్న హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులను ప్రజా న్యూస్ నెట్‌వర్క్ జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్, డీసీసీ మాజీ అధ్యక్షుడు షేక్ మన్సూర్ అలీ కలిసి అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సమర్థవంతంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తున్నందుకు ఈ గుర్తింపు లభించడం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



## హుజుర్ నగర్ ఐఎన్‌టీయూసీ పట్టణ అధ్యక్షుడిగా మద్దం నాగేందర్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 ప్రజా న్యూస్ నెట్‌వర్క్ షేక్. అబ్దుల్ రజాక్ జిల్లా ప్రతినిధి** : హుజుర్ నగర్ ఐఎన్‌టీయూసీ పట్టణ అధ్యక్షుడిగా మద్దం నాగేందర్ ముదిరాజ్ నియమితులయ్యారు. తన నియామకానికి సహకరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి. సంజీవరెడ్డి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, జిల్లా అధ్యక్షుడు ఆలకుంట్ల బాలకృష్ణకు మద్దం నాగేందర్ కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో ఐఎన్‌టీయూసీని మరింత బలోపేతం చేస్తూ కార్మికుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తానని ఆయన అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, పని ప్రదేశాల్లో రక్షణ, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు, కార్మిక హక్కులు వంటి అంశాలపై నిరంతరం పోరాడుతూ కార్మికులకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. హుజుర్ నగర్ పట్టణంలోని వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను ఐక్యం చేసి వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. కార్మికుల సంక్షేమంతో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కూడా తన వంతు కృషి చేస్తానని మద్దం నాగేందర్ పేర్కొన్నారు. తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన నాయకుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ఐఎన్‌టీయూసీని పట్టణ స్థాయిలో మరింత బలమైన కార్మిక సంఘంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య గౌడ్, మండల అధ్యక్షుడు మేళ్లచెరువు ముక్కంటి, ఐఎన్‌టీయూసీ నాయకుడు చింతకాయల రాము, పార్బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు సలిగంటి జానయ్య, ఫ్రూట్ మార్కెట్ పెట్టి వెండర్స్ ఉపాధ్యక్షుడు గౌని లింగరాజు, కోశాధికారి ఎస్.కె. ఉస్మాన్, కమిటీ సభ్యులు ఎస్.కె. నాగుల్ మీరా, రబ్బాని, ఉదయ్, గోపి, భూతం శ్రీను, రత్నం తదితరులు పాల్గొన్నారు.



## కోదాడలో గంజాయి ముఠా అరెస్ట్

### ఏడుగురి అరెస్ట్.. 1.5 కిలోల గంజాయి, నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 ప్రజా న్యూస్ నెట్‌వర్క్ షేక్. అబ్దుల్ రజాక్ జిల్లా ప్రతినిధి** : కోదాడ పట్టణంలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న ముఠాను కోదాడ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి సుమారు 1.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వద్ద నుంచి గంజాయితో పాటు నాలుగు ద్విచక్ర వాహనాలు, ఐదు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా పెట్టిన పోలీసులు పక్కా సమాచారంతో చర్యలు చేపట్టి ముఠాను పట్టుకోవడం చర్చనీయాంశంగా మారింది. యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో గంజాయి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై నిఘా మరింత పెంచినట్లు తెలుస్తోంది. గంజాయి వంటి మత్తు పదార్థాలను అక్రమంగా రవాణా చేయడం, విక్రయించడం, వినియోగానికి ప్రోత్సహించడం చట్టపరంగా నేరమని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. పట్టుబడిన ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉన్న ప్రజలు పోలీసులకు తెలియజేయాలని, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మత్తు పదార్థాల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీసులు కోరుతున్నారు.




## కలెక్టర్ సంతకం ఫోర్జరీ ఆరోపణలు-బ్యాంక్ మేనేజర్ అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 ప్రజా న్యూస్ నెట్‌వర్క్ షేక్. అబ్దుల్ రజాక్ జిల్లా ప్రతినిధి** : సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంతకాన్ని కోటక్ మహీంద్రా బ్యాంక్ మేనేజర్ కోడూరు రఘుప్రసాద్ ఫోర్జరీ చేసినట్లు ఆరోపణలు రావడంతో ఈ వ్యవహారం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జిల్లా కలెక్టర్ పేరిట నిర్వహిస్తున్న జాయింట్ బ్యాంకు ఖాతాకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలలో కలెక్టర్ సంతకాలకు సంబంధించిన అక్రమాలు చోటుచేసుకున్నట్లు సమాచారం. జాయింట్ ఖాతాకు సంబంధించిన లావాదేవీల సమయంలో ఉపయోగించిన సంతకాలపై అనుమానాలు రావడంతో డీఆర్డీఏ పీడీ సన్యాసయ్య ఈ విషయాన్ని గుర్తించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అధికారిక ఖాతాకు సంబంధించిన ఆర్థిక లావాదేవీల్లో సంతకాల వ్యవహారం వెలుగులోకి రావడంతో అధికారులు దీనిని అత్యంత తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ తరఫున ఈ నెల 16న చివ్వెంల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు దర్యాప్తును ప్రారంభించి బ్యాంకు ఖాతాకు సంబంధించిన లావాదేవీలు, సంబంధిత పత్రాలు, సంతకాల వివరాలు తదితర అంశాలను పరిశీలించినట్లు సమాచారం. దర్యాప్తులో భాగంగా కోటక్ మహీంద్రా బ్యాంక్ మేనేజర్ కోడూరు రఘుప్రసాద్‌ను పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలిసింది. అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించినట్లు సమాచారం. జిల్లా కలెక్టర్‌కు సంబంధించిన జాయింట్ బ్యాంకు ఖాతా లావాదేవీల్లో సంతకాల ఫోర్జరీ ఆరోపణలు రావడం సాధారణ విషయం కాకపోవడంతో ఈ కేసుపై అధికార వర్గాల్లో ఆసక్తి నెలకొంది. సంతకాల అక్రమం ఏ సందర్భంలో జరిగింది, ఏయే లావాదేవీలకు సంబంధించి ఈ వ్యవహారం చోటుచేసుకుంది, బ్యాంకు రికార్డుల్లో ఉన్న వివరాలు ఏమిటి, ఈ ఘటన వెనుక మరెవరైనా ఉన్నారా అనే అంశాలను పోలీసులు వివిధ కోణాల్లో పరిశీలిస్తున్నట్లు సమాచారం. కేసు దర్యాప్తులో భాగంగా బ్యాంకు రికార్డులు, లావాదేవీల వివరాలు, సంబంధిత పత్రాలు, సంతకాల నమూనాలను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించే దిశగా పోలీసులు చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. అధికారిక దర్యాప్తు పూర్తయ్యే కొద్దీ ఈ వ్యవహారానికి సంబంధించిన మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అధికారికంగా నిర్ధారించాల్సిన అంశాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్న నేపథ్యంలో కేసులో తదుపరి పరిణామాలు ఆసక్తికరంగా మారాయి.

## సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ రైల్వే కారిడార్ ఏర్పాటు చేయాలి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన అఖిలపక్ష జేఏసీ బృందం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 ప్రజా న్యూస్ నెట్‌వర్క్ షేక్. అబ్దుల్ రజాక్ జిల్లా ప్రతినిధి** : సూర్యాపేట జిల్లాకు బుల్లెట్ ట్రైన్ రైల్వే కారిడార్ ఏర్పాటు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో కొనసాగుతున్న ఉద్యమంలో భాగంగా సూర్యాపేట జిల్లా బుల్లెట్ ట్రైన్ రైల్వే కారిడార్ సాధన సమితి ఆధ్వర్యంలో అఖిలపక్ష జేఏసీ ప్రతినిధుల బృందం ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలిసి బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను సూర్యాపేట మీదుగా ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను వివరించింది. సూర్యాపేట జిల్లా ప్రజల ఆకాంక్షను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, సామాజిక ఉద్యమకారులు, బీసీ సంఘాల ప్రతినిధులతో కూడిన అఖిలపక్ష జేఏసీ బృందం కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం అందించినట్లు తెలిపారు. సూర్యాపేట ప్రాంతం రాష్ట్రంలోని కీలక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఆధునిక రవాణా వ్యవస్థ అందుబాటులోకి వస్తే జిల్లాలో పారిశ్రామిక, వాణిజ్య, విద్యా, వైద్య, పర్యాటక రంగాలతో పాటు ఉపాధి అవకాశాలు మరింతగా పెరిగే అవకాశం ఉందని జేఏసీ ప్రతినిధులు కేంద్ర మంత్రికి వివరించారు. సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ రైల్వే కారిడార్ ఏర్పాటు చేయడం వల్ల జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు వేగవంతమైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని, హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రధాన నగరాలతో అనుసంధానం మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ప్రజల ఆకాంక్షను పరిగణనలోకి తీసుకుని బుల్లెట్ ట్రైన్ మార్గం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ డిమాండ్‌పై అఖిలపక్షంగా కలిసి పోరాటాన్ని మరింత బలోపేతం చేస్తామని జేఏసీ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ ప్రొఫెసర్ ఆరుట్ల జానకి రెడ్డి, ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు రమణ చారి, సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, బీజేపీ రాష్ట్ర నాయకులు మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు, బీజేపీ రాష్ట్ర నాయకురాలు పాదూరి కరుణ, చల్లమల నరసింహ, కర్నాటి కిషన్, సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, జన సమితి రాష్ట్ర కార్యదర్శి ధర్మార్జున్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రవిబాబు, టీఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పీటీసీ జీడి బిక్షం, బీసీ సంఘం నాయకులు సట్టు నాగయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సీఎల్ సిమెంట్ ఫ్యాక్టరీలో అక్రమ కట్టడాల కూల్చివేత

### పోలీస్ పహారా నడుమ ఫారెస్ట్ అధికారుల చర్యలు.. భూముల వ్యవహారంపై విచారణకు డిమాండ్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 ప్రజా న్యూస్ నెట్‌వర్క్ షేక్. అబ్దుల్ రజాక్ జిల్లా ప్రతినిధి** : సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి శివారులోని ఎన్‌సీఎల్ సిమెంట్ ఫ్యాక్టరీ పరిధిలో అక్రమంగా నిర్మించిన కట్టడాలపై ఫారెస్ట్ అధికారులు చర్యలు చేపట్టారు. పోలీస్ పహారా మధ్య ఫారెస్ట్ అధికారులు అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్న నేపథ్యంలో పరిసర ప్రాంతాల్లో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. ఫ్యాక్టరీ పరిధిలోని మైనింగ్ ల్యాండ్‌కు సంబంధించిన వ్యవహారాలపై కూడా సమగ్రంగా విచారణ జరిపించాలని గుండ్లపల్లి, మట్టపల్లి పరిసర ప్రాంతాల గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. మైనింగ్ భూముల వినియోగం, అనుమతులు, సంబంధిత రికార్డులు, భూముల హక్కులకు సంబంధించిన అంశాలను అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అదేవిధంగా లీజు పేరుతో చిన్న, సన్నకారు రైతుల నుంచి భూములు తీసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఆ వ్యవహారంపై కూడా సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. రైతులకు సంబంధించిన భూముల విషయంలో ఎలాంటి అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు చోటుచేసుకున్నా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అక్రమ కట్టడాల కూల్చివేతను అడ్డుకునేందుకు అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు కూడా స్థానికంగా వినిపిస్తున్నాయి. అయితే అధికారుల చర్యలకు ఆటంకం కలగకుండా సంబంధిత భూములు, నిర్మాణాలు, మైనింగ్ కార్యకలాపాలకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించి చట్టప్రకారం నిర్ణయం తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. కేవలం కట్టడాల కూల్చివేతతోనే వ్యవహారాన్ని ముగించకుండా మైనింగ్ ల్యాండ్, లీజులు, రైతుల భూములు, అనుమతులు, నిర్మాణాలపై సమగ్ర విచారణ చేపట్టి నిజానిజాలను ప్రజల ముందుకు తీసుకురావాలని పరిసర గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కోసం బీఆర్ఎస్ ఆందోళన

### కలెక్టర్ కార్యాలయం ముట్టడి.. హామీలు అమలు చేయాలని డిమాండ్

**నాగార్జున సాగర్ ప్రతినిధి ఆగస్టు 17 ప్రజా న్యూస్ నెట్‌వర్క్** : నల్లగొండలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలును కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాలకు అండగా నిలిచే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలను సహించబోమని అన్నారు. అర్హులైన పేదలకు అందాల్సిన రూ.1.16 లక్షల ఆర్థిక సహాయాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం అందిస్తామని చెప్పి మూడేళ్లు గడిచినా ఆ హామీ అమలుకు నోచుకోలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పేద కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. అదేవిధంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో భారీగా అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.గతంలో డ్రా విధానంలో ఎంపికైన అర్హులైన లబ్ధిదారులకే ఇళ్లను కేటాయించాలని, పేదల కోసం నిర్మించిన ఇళ్లను కొందరు అక్రమంగా అమ్ముకుంటున్నారనే ఆరోపణలపై కూడా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. పేదలకు అందాల్సిన సంక్షేమ పథకాలు, ఇళ్ల విషయంలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదల సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు.



## తెలంగాణ ఉద్యమకారుల కేసుల వివరాలు ఇవ్వాలి


### ఎఫ్ఐఆర్, బైండోవర్ కాపీలు అందించాలని డీఎస్పీకి వినతి




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 ప్రజా న్యూస్ నెట్‌వర్క్ షేక్. అబ్దుల్ రజాక్ జిల్లా ప్రతినిధి** : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలిదశ నుంచి మలిదశ వరకు జరిగిన ఉద్యమాల్లో పాల్గొని పోరాటాలు చేసిన ఉద్యమకారుల కేసుల వివరాలను అందించాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుండెపంగు రమేష్ కోదాడ డీఎస్పీ శ్రీనివాస రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కోదాడ పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యమ సమయంలో వివిధ ఆందోళనలు, నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న ఉద్యమకారులపై నమోదైన కేసుల వివరాలను అందించాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక పోరాటాలు చేసి జైలు జీవితం అనుభవించిన వారితో పాటు బైండోవర్ కేసులు ఎదుర్కొన్న ఉద్యమకారుల వివరాలు చరిత్రలో భద్రపరచాల్సిన అవసరం ఉందని రమేష్ పేర్కొన్నారు. కోదాడ డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో తెలంగాణ ఉద్యమకారులపై నమోదైన ఎఫ్ఐఆర్‌ల వివరాలతో పాటు బైండోవర్ కేసులకు సంబంధించిన కాపీలను అందించాలని డీఎస్పీని కోరారు. ఉద్యమ సమయంలో కేసులు ఎదుర్కొన్న ప్రతి ఉద్యమకారుడి వివరాలు సేకరించి భవిష్యత్ తరాలకు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ చరిత్రను అందుబాటులో ఉంచేందుకు ఈ వివరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఉద్యమకారుల త్యాగాలు, పోరాటాలను గుర్తించడంతో పాటు వారికి సంబంధించిన అధికారిక రికార్డులను సేకరించడం తమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. వినతిపత్రాన్ని స్వీకరించిన డీఎస్పీ శ్రీనివాస రెడ్డి సంబంధిత అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చిలుకూరు మండల అధ్యక్షుడు బెల్లంకొండ ప్రభాకర్ గౌడ్, మునగాల మండల అధ్యక్షుడు పోలంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, దుగ్గిపోయిన రామకృష్ణ, బొమ్మకంటి వీరబాబు, అంబాల వెంకటి, దొడ్డ శ్రీను, మేకపోతుల శ్రీను, మండవ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తుని రైతాంగాన్ని ఆదుకోవాలి...తుని రైతుల కష్టాలను అసెంబ్లీలో ప్రస్తావించిన యనమల దివ్య

**తుని, ఆగస్టు 17 ప్రజా న్యూస్ నెట్వర్క్:** ఎలినో ప్రభావంతో తుని నియోజకవర్గంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వ విప్ యనమల దివ్య అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లారు. తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతులకు ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని ఆమె కోరారు.తుని నియోజకవర్గంలో ప్రతి ఏడాది 32,260 ఎకరాల్లో వరి పంట సాగు అవుతుందని, అయితే ఈ ఏడాది ఎలినో ప్రభావంతో 18 వేల ఎకరాలపై ప్రభావం పడిందని యనమల దివ్య తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రస్తుత ఖరీఫ్ సాగు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఆయకట్టుకు తక్షణమే పంపా నుంచి నీటిని విడుదల చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పుష్కర ఎత్తిపోతల ద్వారా పంపా జలాశయానికి శాశ్వత ప్రాతిపదికన నీటిని అందించే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.వర్షాలు లేక వరి నాట్లు వేసే పరిస్థితి కనిపించకపోవడంతో రైతులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని ఆమె కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా క్రాప్ హాలిడే పీరియడ్‌లో రైతులకు ఉపాధి కల్పించి, వలసలు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకునేందుకు రైతులకు ఉచితంగా విత్తనాలు అందించాలని యనమల దివ్య విజ్ఞప్తి చేశారు. పశుపోషణ కూడా భారంగా మారిందని పేర్కొంటూ పశువులకు తగిన నీటి సదుపాయం కల్పించడంతో పాటు ఉచితంగా దాణా సరఫరా చేయాలని కోరారు.రైతులకు అందించే పంటల బీమా మొత్తాన్ని పెంచాలని, క్రాప్ హాలిడే సమయంలో రైతుల జీవనభృతికి ప్రత్యేక ప్యాకేజీ అమలు చేయాలని ఆమె సూచించారు. ఆయిల్ ఇంజన్ల వినియోగానికి అవసరమైన రబ్బర్ ట్యూబ్‌లను ఉచితంగా అందించాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు.ఇదిలా ఉండగా, తుని నియోజకవర్గంలో రైతులు ఆరుగాలం శ్రమించి సాగు చేస్తున్న పంటలను కోతులు తీవ్రంగా నష్టపరుస్తున్నాయని యనమల దివ్య తెలిపారు. కోతుల బెడద నుంచి రైతాంగానికి ఉపశమనం కల్పించే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.



# ట్రెడ్‌మిల్‌పై పరుగుల తుపాను.. యాష్లే ప్రపంచ రికార్డు!

**44 ఏళ్ల వయసులో అసాధారణ ఘనత**

**12 గంటల 47 నిమిషాల్లో 100 మైళ్ల పరుగు**

**గత రికార్డును గంటన్నర తేడాతో అధిగమించిన యాష్లే పాల్సన్**

**140కి పైగా మారథాన్‌లు.. 25కు పైగా ఐరన్‌మ్యాన్ పోటీలు పూర్తి**

**మహిళల విభాగంలో గిన్నిస్ రికార్డుతో సరికొత్త చరిత్ర**

**బోస్టన్, ఆగస్టు 17:** వయసు అడ్డుకాదు.. సంకల్పానికి హద్దులుండవని నిరూపించింది అమెరికా అల్ట్రా మారథాన్ రన్నర్ యాష్లే పాల్సన్. 44 ఏళ్ల వయసులో ట్రెడ్‌మిల్‌పై ఏకంగా 100 మైళ్లు (సుమారు 161 కిలోమీటర్లు) పరుగెత్తి ప్రపంచ రికార్డు సృష్టించింది. కేవలం 12 గంటల 47 నిమిషాల 10 సెకన్లలో ఈ దూరాన్ని పూర్తి చేసి మహిళల విభాగంలో అత్యంత వేగంగా ట్రెడ్‌మిల్‌పై 100 మైళ్లు పరుగెత్తిన అథ్లెట్‌గా గిన్నిస్ రికార్డుల్లో చోటు సంపాదించింది. మసాచుసెట్స్‌లోని బోస్టన్‌లో ఏప్రిల్ 18న జరిగిన మారథాన్ ఎక్స్‌పో వేదికగా యాష్లే ఈ రికార్డు ప్రయత్నం చేసింది. గతంలో నమోదైన రికార్డు కంటే దాదాపు గంటన్నర ముందుగానే లక్ష్యాన్ని చేరుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది. వేలాది మంది అభిమానులు చూస్తుండగా గంటల తరబడి ట్రెడ్‌మిల్‌పై పరుగును కొనసాగించి తన అసాధారణ శారీరక, మానసిక సామర్థ్యాన్ని చాటింది.

### 'డ్రెడ్‌మిల్'పైనే కఠోర సాధన

ట్రెడ్‌మిల్‌ను సరదాగా 'డ్రెడ్‌మిల్' అని పిలిచే యాష్లే. ప్రపంచ రికార్డు కోసం దానిపైనే లెక్కలేనన్ని మైళ్లు సాధన చేసింది. రోడ్డుపై పరుగులో మలుపులు, ఎత్తుపల్లాలు ఉండటంతో శరీర కదలికల్లో మార్పు ఉంటుంది. ట్రెడ్‌మిల్‌పై మాత్రం గంటల తరబడి ఒకే తరహా కదలిక కొనసాగడంతో కొన్ని కండరాలపై నిరంతర ఒత్తిడి పడుతుందని యాష్లే తెలిపింది. రికార్డు ప్రయత్నంలో విరామాలు తీసుకునేందుకు అవకాశం ఉన్నప్పటికీ గడియారం మాత్రం ఆగదు. దీంతో అవసరమైనప్పుడు అతి స్వల్ప విరామాలు మాత్రమే తీసుకుంటూ ఆమె పరుగును కొనసాగించింది. ఒక దశలో ఏకంగా మూడు గంటలపాటు విరామం లేకుండా పరుగెత్తింది.

### 'బాడ్‌వాటర్'లోనూ ఆమెదే రికార్డు

యాష్లేకు ఇది తొలి అసాధారణ ఘనత కాదు. 2023లో ప్రపంచంలోనే అత్యంత కఠినమైన రేసుల్లో ఒకటిగా పేరొందిన బాడ్‌వాటర్ 135 అల్ట్రామారథాన్లోనూ మహిళల విభాగంలో అత్యంత వేగంగా లక్ష్యాన్ని చేరుకున్న రికార్డు ఆమె పేరిట ఉంది. 135 మైళ్ల ఈ రేసులో ఎడారి ప్రాంతంలో తీవ్ర ఉష్ణోగ్రతలను తట్టుకుంటూ పరుగెత్తాల్సి ఉంటుంది. ఇప్పటివరకు యాష్లే 140కి పైగా మారథాన్‌లు, 25కు పైగా ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్‌లు పూర్తి చేసింది. అనేక అల్ట్రామారథాన్‌లతో పాటు 200 మైళ్లకు పైగా దూరం ఉండే పోటీల్లోనూ పాల్గొంది.

### కుటుంబమే కొండంత బలం

రికార్డు ప్రయత్నంలో యాష్లేను ప్రోత్సహించేందుకు అభిమానులు ఆమె ప్రత్యేకమైన నియాన్ రంగు జుట్టుకు గుర్తుగా పింక్ విగ్‌లు ధరించి సందడి చేశారు. భర్త మాట్‌తో పాటు నలుగురు పిల్లలు, మనవడు కూడా ఆమెకు అండగా నిలిచారు. తన కుమారుడు ఐప్యాడ్ పట్టుకుని వీడియో కాల్ ద్వారా మిగతా పిల్లలకు తన రికార్డు పరుగును చూపించిన క్షణం ఎప్పటికీ మరిచిపోలేనిదని యాష్లే పేర్కొంది. "పెద్ద కలలు కనండి.. కష్టపడండి.. స్థిరంగా ముందుకు సాగండి" అనే సందేశంతో యాష్లే తన విజయాన్ని కుటుంబానికి అంకితం చేసింది. భవిష్యత్తులో మరిన్ని రికార్డులను బద్దలు కొట్టడమే తన లక్ష్యమని ప్రకటించింది.



# అమ్మాయిల పోరు డ్రా

**అమ్‌స్టెల్‌వీన్ (నెదర్లాండ్స్):** హాకీ ప్రపంచకప్‌లో టైటిల్ వేటను భారత మహిళల జట్టు డ్రాతో ఆరంభించింది. పూల్-డీలో భాగంగా ఆదివారం ఇక్కడ ఉత్కంఠగా జరిగిన మ్యాచ్‌లో భారత్.. చైనాతో పోరును 2-2తో డ్రాగా ముగించింది. మూడో క్వార్టర్ దాకా మ్యాచ్‌లో ఆధిక్యం సాధించి గెలుపు దిశగా సాగిన మన అమ్మాయిలు.. ఆ తర్వాత ప్రత్యర్థికి గోల్ సమర్పించుకుని డ్రాతో సంతృప్తిపడాల్సి వచ్చింది. భారత్ తరఫున నవ్‌నీత్ కౌర్ (8వ నిమిషంలో), దీపికా (26వ) గోల్స్ చేయగా చైనా నుంచి ఝూంగ్ యింగ్ (14వ), మా నింగ్ (39వ) గోల్స్ సాధించారు. తర్వాతి మ్యాచ్‌లో భారత్ ఈనెల 18న దక్షిణాఫ్రికాతో తలపడనుంది. కాగా పురుషుల విభాగంలో భారత్.. తమ రెండో మ్యాచ్‌లో సోమవారం ఇంగ్లండ్‌తో ఆడనుంది.

# హుజుర్ నగర్‌లో నేడు నిరుద్యోగుల సదస్సు

## విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై ఏనుగుల రాకేష్ రెడ్డి పర్యటన

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 ప్రజా న్యూస్ నెట్‌వర్క్ షేక్.అబ్దుల్ రజాక్ జిల్లా ప్రతినిధి :**

హుజుర్ నగర్ నియోజకవర్గంలో నేడు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరుద్యోగుల సదస్సుతో పాటు విద్యార్థులు, యువత సమస్యలపై పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొననున్న ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలు, ఉద్యోగ అవకాశాలు, యువతకు ఇచ్చిన హామీల అమలు తదితర అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు. ఉదయం 11 గంటలకు హుజుర్ నగర్ మేళ్లచెరువు రోడ్డులోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో నిరుద్యోగుల సదస్సు నిర్వహించనున్నారు. అనంతరం నియోజకవర్గంలోని పలు విద్యాసంస్థలను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకోనున్నారు. ఇందులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలను సందర్శించే కార్యక్రమం ఉంది. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, తాగునీరు, భోజనం, వసతి, విద్యా సదుపాయాలు,



ఉపాధ్యాయుల పరిస్థితులు తదితర అంశాలను పరిశీలించి విద్యార్థులు, అధ్యాపకులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకోనున్నారు. విద్యార్థుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటిని సంబంధిత వర్గాల దృష్టికి తీసుకెళ్లేలా కార్యక్రమాన్ని కొనసాగించనున్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో యువతకు ప్రకటించిన యూత్ డిక్లరేషన్ హామీల అమలుపై నిరుద్యోగుల సదస్సులో ప్రధానంగా చర్చించనున్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు, నియామకాలు, ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు వంటి అంశాలపై యువత అభిప్రాయాలను తెలుసుకోనున్నారు. హుజుర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, పిల్లుట్ల రఘు, స్థానిక బిఆర్ఎస్ నాయకుల సమన్వయంతో ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయి. కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ప్రస్తుత సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సోషల్ మీడియా కన్వీనర్లు, యువజన నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగ యువత పాల్గొననున్నారు.విద్యార్థులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలను తెలుసుకుని వాటిపై చర్చించడం, సంబంధిత అంశాలను ప్రజల ముందుకు తీసుకురావడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా కొనసాగనుంది.

# ఆషాఢ మాసోత్సవాల్లో తలుపులమ్మ అమ్మవారి దర్శనానికి భక్తుల వెల్లువ

## రూ.2.09 కోట్లకు చేరిన ఉత్సవ ఆదాయం.. గతేడాదితో పోలిస్తే రూ.52.91 లక్షలు అధికం



**తుని, ఆగస్టు 17 ప్రజా న్యూస్ నెట్వర్క్:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన లోవ గ్రామంలోని శ్రీ తలుపులమ్మ అమ్మవారి దేవస్థానంలో 2026 ఆషాఢ మాసోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఆలయ అభివృద్ధి పనులు తుది దశకు చేరుకోవడంతో పాటు భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక క్యూలైన్లు, మంచినీరు, మజ్జిగ, ప్రథమ చికిత్స కేంద్రాలు, పోలీసు బందోబస్తు, వాహనాల పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేశారు. దీంతో ఉత్సవాల సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. గత ఏడాది ఆషాఢ మాసంతో పోలిస్తే ఈ ఏడాది భక్తుల సంఖ్య పెరిగినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. అదే విధంగా ఉత్సవాల సందర్భంగా వచ్చిన ఆదాయం కూడా గతేడాదితో పోలిస్తే అధికంగా నమోదైంది. 2026 ఆషాఢ మాసోత్సవాలు 15.07.2026 నుంచి 12.08.2026 వరకు నిర్వహించగా, వివిధ విభాగాల ద్వారా దేవస్థానానికి ఆదాయం సమకూరింది. ప్రసాదాల విక్రయం ద్వారా రూ.36,25,730, దర్శనాలు, సేవల ద్వారా రూ.57,06,568, కేశఖండన టికెట్ల ద్వారా రూ.2,10,440, వాహన పూజా టికెట్ల ద్వారా రూ.1,39,702, వసతి రుసుముల ద్వారా రూ.11,77,743, ఇతర మార్గాల ద్వారా రూ.7,65,744 ఆదాయం వచ్చింది. అదనంగా 38 రోజుల హుండీ లెక్కింపులో రూ.92,81,856 ఆదాయం నమోదైంది. దీంతో ఆషాఢ మాసోత్సవాల మొత్తం ఆదాయం రూ.2,09,07,777కు చేరింది. గత ఏడాది ఆషాఢ మాస ఆదాయంతో పోలిస్తే ఈసారి రూ.52,91,079 అధికంగా ఆదాయం వచ్చినట్లు దేవస్థానం అధికారులు వెల్లడించారు. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే చర్యల్లో భాగంగా శ్రీ తలుపులమ్మ దేవస్థానంలో త్వరలో ఎస్కలేటర్ ఏర్పాటు చేయడంతో పాటు మరిన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఉప కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి తెలిపారు.

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి

# హైకోర్టు పేరుతో సంక్షేమ పథకాలను నిలిపివేయాలని కుట్ర: బీఆర్ఎస్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 ప్రజా న్యూస్ నెట్‌వర్క్ షేక్. అబ్దుల్ రజాక్ జిల్లా ప్రతినిధి**

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిలిపివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు పేరుమల్ల సతీష్ ఆరోపించారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు పాలకీడు మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి నిరసన, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పేరుమల్ల సతీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కూడా కొనసాగించకుండా పేదలకు అందుతున్న ప్రయోజనాలను దూరం చేసే ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. ముఖ్యంగా పేద కుటుంబాలకు అండగా నిలిచే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయకూడదని డిమాండ్ చేశారు. ఈ పథకాలపై హైకోర్టులో కొనసాగుతున్న వ్యవహారాన్ని సాకుగా చూపిస్తూ ప్రభుత్వం పేదలకు అందాల్సిన ఆర్థిక సహాయాన్ని నిలిపివేయాలని చూస్తోందని ఆరోపించారు. హైకోర్టు సంబంధిత అంశంపై ప్రభుత్వ వాదనలు వినిపించేందుకు సమయం ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు ప్రభుత్వం తరఫున స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడంపై ఆయన ప్రశ్నించారు. పేదల సంక్షేమానికి సంబంధించిన పథకాల విషయంలో ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేదల హక్కులు, సంక్షేమ పథకాల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సంక్షేమ పథకాలను కొనసాగించడంతో పాటు అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నబోయిన నరసింహ, హరి నాయక్, కొండల్, భార్గవ్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, రాజు, కృష్ణ, కాశయ్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గాజువాకలో మహా గణపతి ఉత్సవాలకు వేళాయే...

**విశాఖపట్నం, ఆగస్టు 17 : ప్రజా న్యూస్ విశాఖపట్నం, స్టాఫ్ రిపోర్టర్, పీ.ఎం. నాయుడు.**

గణపతి ఉత్సవాలకు పేరుగాంచిన గాజువాక పట్టణశీలోని ఎస్ వి ఎంటర్టైన్మెంట్ నిర్వహణలో రూపుదిద్దుకుంటున్న కోటి గాజులతో దివ్య కంకణ అలంకార మహాగణపతి విగ్రహం తయారీ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం మట్టి పూజ చేశారు.స్వామివారి విగ్రహం పాదాల చెంత మట్టిని అలంకరించి అర్చకుల మంత్రోచ్చారణ మధ్య పూజలు నిర్వహించారు.నిర్వాహకులు కొసిరెడ్డి గణేష్ (చెర్రీ) పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ గణపతి ఉత్సవాలకు ఖైతరాబాద్ పేరుగాంచితే అందుకు దీటుగా గాజువాకలో గత కొన్నేళ్లుగా ఉత్సవాలను నిర్వహిస్తూ ఎస్వీ ఎంటర్టైన్మెంట్ సంస్థ ఆధ్యాత్మిక వాతావరణాన్ని తీసుకొస్తుందని కొనియాడారు.విశాల ప్రాంగణం, శ్రీనగర్ డిమార్ట్ కు ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో అనకాపల్లి కళాకారులచే విగ్రహం తయారీ జరుగుతుంది అని,ఇందుకోసం కోటి గాజులను వినియోగించడం ఇది ఎంతో శుభప్రదం అని పేర్కొన్నారు.ఉత్సవాల నిర్వహణతో గాజువాక ఖ్యాతి ప్రపంచానికే తెలియచెప్పేలా నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కొశిరెడ్డి జ్యోతి,బిజెపి నాయకులు గూటూరు శంకరరావు,బాటా శ్రీనివాసరావు,కొసిరెడ్డి పృథ్వి తదితరులు పాల్గొన్నారు..



# గాలేలో భారత్ పట్టు.. గిల్ సూపర్ క్యాచ్!

- 99 పరుగులకే శ్రీలంక ఐదు వికెట్లు డౌన్
- తొలి ఓవర్‌లోనే సిరాజ్ దెబ్బ
- వరుస వికెట్లతో చెలరేగిన మానవ్ సుతార్
- కమిందు మెండిస్‌ను వెనక్కి పంపిన కుల్దీప్
- గాల్లోకి దూకి అద్భుత క్యాచ్ అందుకున్న గిల్

**గాలే:** శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టులో భారత్ పట్టు బిగించింది. తొలి ఇన్నింగ్స్‌లో 462 పరుగుల భారీ స్కోరు చేసిన భారత జట్టు.. అనంతరం బౌలింగ్‌లోనూ సత్తా చాటింది. మూడో రోజు భోజన విరామ సమయానికి శ్రీలంకను 99 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయేలా చేసింది. దీంతో ఆతిథ్య జట్టు ఇంకా 363 పరుగులు వెనుకబడి ఉంది. శ్రీలంక ఇన్నింగ్స్ ఆరంభంలోనే మహ్మద్ సిరాజ్ దెబ్బకొట్టాడు. తన తొలి ఓవర్‌లోనే నిషాన్ ఫెర్నాండోను పరుగులేమీ చేయకుండానే పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాత మానవ్ సుతార్ వరుసగా రెండు కీలక వికెట్లు పడగొట్టాడు. దినేశ్ చండీమాల్, లహిరు ఉదారాలను ఔట్ చేసి శ్రీలంకను ఒత్తిడిలోకి నెట్టాడు. కుల్దీప్ యాదవ్ కూడా కీలక సమయంలో వికెట్ సాధించాడు.

### గాల్లోకి దూకిన గిల్..

కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో కమిందు మెండిస్ ఇచ్చిన క్యాచ్‌ను శుభ్‌మన్ గిల్ అద్భుతంగా అందుకున్నాడు. బంతి తనకు ఎడమవైపు వెళ్తుండగా మెరుపువేగంతో స్పందించిన గిల్ గాల్లోకి డైవ్ చేసి ఒంటి చేత్తో క్యాచ్‌ను ఒడిసిపట్టాడు.




ఈ క్యాచ్ మ్యాచ్‌కే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అంతకుముందు తొమ్మిది వికెట్లకు 460 పరుగులతో మూడో రోజు ఆట ప్రారంభించిన భారత్ మరో రెండు పరుగులు జోడించి 116.4 ఓవర్లలో 462 పరుగులకు ఆలౌటైంది. భారత తొలి ఇన్నింగ్స్‌లో దేవదత్ పడిక్కల్ 167 పరుగులతో భారీ ఇన్నింగ్స్ ఆడాడు. శ్రీలంక బౌలర్లలో ప్రభాత్ జయసూర్య 109 పరుగులిచ్చి నాలుగు వికెట్లు పడగొట్టాడు. వర్షం కారణంగా ఆదివారం రెండు సెషన్ల ఆట నిలిచిపోయినప్పటికీ మూడో రోజు భారత బౌలర్లు ఆరంభం నుంచే శ్రీలంకపై విరుచుకుపడ్డారు. ఐదు వికెట్లు త్వరగా పడిపోవడంతో తొలి టెస్టుపై భారత్ పట్టు మరింత బిగిసింది.